RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :49 | సోమవారం 17 నవంబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి: కేటీఆర్



హైదరాబాద్: రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా.. పత్తి కొనుగోలు తీవ్ర సంక్షోభంలో పడింది. తేమ శాతం, కపాస్ మొబైల్ యాప్‌లో రిజిస్ట్రేషన్, జిన్నింగ్ మిల్లుల అవినీతి, మిల్లుల గ్రేడింగ్ అంటూ సీసీఐ పత్తిని కొనుగోలు చేయకుండా సాకులు చెబుతోంది. రాష్ట్రంలో 28 లక్షల టన్నుల పత్తిని కొనుగోలు చేయాలనే లక్ష్యం ఉండగా.. నెల రోజుల్లో కేవలం 1.12 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు. అకాల వర్షాలతో ఇప్పటికే పంట నష్టపోయి ఇబ్బందులు పడుతున్న రైతులు మిగిలిన పంటను అమ్ముకోలేక నష్టాల పాలవుతున్నారు. దాదాపు 50 లక్షల ఎకరాల్లో పత్తిని పండించిన కర్షకులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే.. కాంగ్రెస్, భాజపా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.




65 పైరసీ వెబ్‌సైట్లు

ఐ బొమ్మ రవితోనే క్లోజ్

# నో బొమ్మ..

## 65 పైరసీ వెబ్‌సైట్లు క్లోజ్

**రవి వెనుక ఎలాంటి ముఠా లేదు.. అంతా వన్‌మ్యాన్ షోనే**

**ఓటీటీ, ఇతర వెబ్‌సైట్లలోని సినిమాలే తన వెబ్‌సైట్లలో..**

**ప్రకటనలు లేకపోవడంతో వీటికి ఎక్కువ క్రేజ్**

**కోర్టు అనుమతితో రవిని కస్టడీలోకి తీసుకోవాలని పోలీసుల నిర్ణయం**

'సినిమా విడుదల సందర్భంలో రేట్లు పెంచేస్తూ ప్రభుత్వమే జీఓలు ఇస్తుంది. అలా పేద వాడికి దూరమైన సినిమాను విడుదలైన కొన్ని గంటల్లోనే రవి ఉచితంగా అందిస్తున్నాడు. అది తప్పెలా అవుతుంది?' అని, 'ఇప్పుడిక అమీర్‌పేట కుర్రాళ్లు, మిడిల్ క్లాస్ స్టూడెంట్ల పరిస్థితి ఏమిటో?' అని కామెంట్లు కనిపిస్తున్నాయి.

**హైదరాబాద్:** సినిమాలను పైరసీ చేస్తూ చిత్ర పరిశ్రమతోపాటు పోలీసులకు సవాల్ విసిరి, ముప్పుతిప్పలు పెట్టిన 'ఐబొమ్మ' ఇమ్మడి రవికి సంబంధించి కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు అంతా భావిస్తున్నట్లు అతడి వెనుక ఎలాంటి ముఠా లేదని బయటపడింది. తన గుట్టు బయటపడకుండా ఒక్కడిగానే పనిచేస్తూ పైరసీ సైట్ల నుంచి కాపీ చేస్తూ కథ నడిపాడని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నాంపల్లి న్యాయస్థానం ఇతడికి 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఐబొమ్మ సహా 65 వెబ్‌సైట్లను పోలీసులు మూసేయించారు.

**ఎంబీఏ చదివి... కంపెనీ పెట్టి..**

ఇమ్మడి రవి దేశవ్యాప్తంగా ఏజెంట్లను పెట్టుకుని థియేటర్లలో రికార్డింగ్ చేయించడం, డిజిటల్ మీడియా సంస్థలు, ఓటీటీల సర్వర్లను హ్యాక్ చేసి హెచ్‌డీ ప్రింట్స్ సంగ్రహిస్తాడని అందరూ అంచనా వేశారు. వీటినే ఐ బొమ్మ, బప్పం, ఇరాదే... ఇత్యాది 65 వెబ్‌సైట్లలో ఉంచుతున్నాడని అనుకున్నారు. రవి పట్టుబడిన తర్వాత అతడి విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలతో పోలీసులు అవాక్కయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి చెందిన రవి ముంబై యూనివర్సిటీలో ఎంబీఏ చదివాడు. ఆపై కొన్నాళ్లు ఉద్యోగం చేయడంతోపాటు ఈఆర్ ఇన్ఫోటెక్ పేరుతో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ సైతం నిర్వహించాడు. సినీ పైరసీపై దృష్టి పెట్టి తన చేతికి మట్టి అంటకుండా పని చేసుకుపోయాడు.

**ఆ సైట్లలో ఉన్న సినిమాలను రికార్డు చేసి..**

ఏళ్లుగా పైరసీ సినిమాలను తన వెబ్‌సైట్లలో ఉంచి సినీ రంగానికి భారీ నష్టం రావడానికి కారణమైన రవి ఇప్పటివరకు ఏనాడూ ఒక్క చిత్రాన్ని కూడా రికార్డు చేయలేదు.. చేయించలేదు.. సర్వర్లు హ్యాక్ చేయలేదు. మూవీరూల్జ్, తమిళ్‌వన్ సహా వివిధ పైరసీ వెబ్‌సైట్లను క్రమం తప్పకుండా వీక్షించే ఇతగాడు అందులో అప్‌లోడ్ అయిన సినిమాను కొన్ని సాఫ్ట్‌వేర్స్ వాడి రికార్డు చేసేవాడు. ఇలా రికార్డు చేసిన ప్రింట్‌ను తన వెబ్‌సైట్లలో పొందుపరిచే వాడు. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లోనూ అప్‌లోడ్ అయిన సినిమాలను ఇలానే రికార్డు చేసి తన సైట్‌లో పెట్టేవాడు.



## తెలంగాణ రైజింగ్ విజన్ ప్రపంచానికి

# చూపిస్తాం

ఫ్యూచర్‌సిటీలో సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ వేదిక కోసం పరిశీలన**

## భారత్ ఫ్యూచర్‌సిటీ

**కందుకూరు:** గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రపంచానికి చూపిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరా బాద్ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతమని, అద్భుతమైన వాతావరణం, తక్కువ ధరలకు నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉంటాయనే విషయాలను గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచ నలుమూలల నుంచి తరలిరానున్న పారిశ్రామికవేత్తలకు వివరిస్తామన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ వేదిక పరిశీలనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన గచ్చిబౌలి స్టేడియంతోపాటు భారత్ ఫ్యూచర్‌సిటీని సందర్శించారు. సమ్మిట్ కోసం చేపట్టనున్న ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం భట్టి విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలను 2047 డాక్యుమెంట్ ద్వారా ప్రపంచానికి వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు కేబినెట్ ప్రత్యేక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2047 వరకు తెలంగాణ ఏ రకంగా ఉండబోతోంది..ఏ రకంగా ఉండాలి అనే విషయాలను వివరిస్తామన్నారు. ఐదు వేదికల పరిశీలన: గ్లోబల్ సమ్మిట్ కోసం నగరానికి నలువైపులా అవసరమైన వేదికలను పరిశీలిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఇటీవల దుబాయ్ ఫెస్టివల్ నిర్వ హణకు ఒక కొత్త నగరాన్ని దుబాయ్ బయట

ప్రాంతంలో ఎంపిక చేసి నిర్వహించారన్నారు. అదే తరహాలో భారత్ ఫ్యూచర్‌సిటీతోపాటు హెచ్‌ఐసీసీ,

హైటెక్స్, గచ్చిబౌలి స్టేడి యం, దుండిగల్ ప్రాంతాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. త్వరలోనే వేదికలను ఖరారు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు జయేశ్‌రంజన్, సందీప్‌కుమార్ సుల్తానియా, వికాస్‌రాజ్, శశాంక, నర్సింహా రెడ్డి, కృష్ణభాస్కర్, ముషారఫ్‌అలీ, మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఫిరాయింపు'.. కొత్త మలుపు



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల వ్యవహారం కొత్త మలుపు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేయగా ఇద్దరు ఎమ్మెల్యేలు నేటికీ స్పందించలేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులకు స్పందించిన మిగతా 8 మంది ఎమ్మెల్యేలపై రెండు విడతల్లో సాగిన స్పీకర్ విచారణ శనివారం పూర్తయింది. దీంతో నోటీసులకు స్పందించని ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ పూర్తి**

**స్పీకర్ నోటీసులకు 8 మంది సమాధానం.. స్పందించని దానం, కడియం... గడువులోగా స్పీకర్ విచారణ చేపట్టకపోవడంపై మళ్లీ సుప్రీంకు బీఆర్‌ఎస్**

**రేపు జరగనున్న విచారణ.. దానం, కడియంపై వేటుపడితే మళ్లీ ఉప ఎన్నికలు**

## బుల్లెట్ రైలు ప్రాజెక్టు అనుభవాలతో

# 'బ్లూ బుక్'..



ముంబయి- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పనిచేస్తున్న ఇంజినీర్లు తమ అనుభవాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఈ తరహా ప్రాజెక్టుల అమలు సమయంలో ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భాగంగా సూరత్‌లో నిర్మిస్తున్న స్టేషన్‌లో ఇంజినీర్లు, ఇతర సిబ్బందితో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పనుల పురోగతిని ఆరా తీశారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పొందిన అనుభవాలను నమోదు చేసి, 'బ్లూ బుక్'లా సంకలనం చేస్తే.. భవిష్యత్తులో పెద్దఎత్తున ఈ తరహా ప్రాజెక్టులను తీసుకొచ్చే విషయంలో దేశం నిర్ణయాత్మకంగా ముందుకు వెళ్లగలదని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. భారత్ పదేపదే ప్రయోగాలు చేయకుండా.. గత నమూనాల నుంచి నేర్చుకున్న విషయాలను ప్రతిబింబించాలన్నారు. ఈ ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ముందుకు సాగుతోందని ప్రధాని మోదీకి సిబ్బంది తెలిపారని ప్రధాన మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది."సూరత్‌లో నిర్మాణంలో ఉన్న బుల్లెట్ రైలు స్టేషన్‌ను సందర్శించాను. ముంబయి- అహ్మదాబాద్ హై స్పీడ్ రైలు కారిడార్ పురోగతిని సమీక్షించాను. దేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై పనిచేస్తున్న బృందంతో సంభాషించే అవకాశం లభించింది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని వెంట రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఉన్నారు.


## హైదరాబాద్‌లో ఫ్లై ఓవర్ల నిర్మాణం పూర్తయ్యేలా చొరవ చూపండి

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ ఈటల వినతి**



హైదరాబాద్: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న పైవంతెనల పనుల్లో తీవ్రజాప్యం జరుగుతోందని, వాటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేశారు. భాజపా ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రామారావు పాటిల్‌లతో కలిసి ఈటల ఆదివారం కేంద్రమంత్రిని నాగ్‌పుర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ నేపథ్యంలో తమ నియోజకవర్గాల్లో నిర్మాణంలో ఉన్న పలు జాతీయ రహదారులు, ఫ్లై ఓవర్లను వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఈటల ఒక ప్రకటనలో వెల్లడించారు. వరంగల్ హైవేలో నిర్మిస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్, నిజామాబాద్ హైవేలో నిర్మిస్తున్న కొంపల్లి పైవంతెన పనులు వేగవంతం చేయాల్సిన అవసరముందని, హైదరాబాద్ రద్దీకి తగ్గట్టు బాలానగర్–నర్సాపూర్, నాగార్జునసాగర్ ఎక్స్‌రోడ్డులో పైవంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాలు ఇచ్చామన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి సహకరించాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి..గడ్కరీని కోరినట్లు వెల్లడించారు.

క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ



# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?







స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.

హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..

రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.

ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.

# జుట్టు పొడిబారిందా..







శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.

గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.

మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే







మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది. మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.

హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.

మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# క్రిస్మస్‌కి ఈ స్వీట్స్ చేస్తే ఇంటిల్లిపాది ఎంజాయ్ చేస్తారు..



క్రిస్మస్ వేడుకలకి నెల రోజుల ముందు స్వీట్స్ చేసుకుంటారు. క్రిస్మస్ కోసం ఇంట్లో ఎన్నో స్వీట్స్ తయారు చేస్తారు. మరికొందరు బయటి నుంచి తెచ్చుకుంటున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇలాంటి కేక్స్‌ని ఇష్టంగా తింటారు. మరి అలాంటి కేక్స్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. వీటిని ఎక్కువగా కేరళలో చేస్తారు. అయితే, మన దగ్గర కూడా వీటిని చాలా మంది ఇష్టంగా చేసుకుని తింటారు. పిండి, చక్కెర, గుడ్లు, కొబ్బరిపాలతో తయారు చేసి నూనెలో డీప్ ఫ్రై చేస్తారు. ఇవి చూడ్డానికి పూరేకుల్లా ఉంటాయి. కాబట్టి, వీటికి ఈ పేరు వచ్చింది.




కజ్జికాయలు.. చూడగానే చాలా మందికి నోరూరుతుంటుంది. ఇవి కూడా క్రిస్మస్ స్వీట్స్‌ల్లో ఒకటి. వీటిని చక్కగా కొబ్బరి, జీడిపప్పు, సెమోలినా, ఎండుద్రాక్షలతో చేస్తారు. బయట క్రిస్పీగా లోపల టేస్టీగా భలే



ఉంటాయి. వీటిని హ్యాపీగా తినొచ్చు. వీటిని కర్ణాటక కుస్వార్, గోవాలోని కన్సోడాల్లో ఎక్కువగా చేసుకుని తింటారు.


గవ్వలు.. వీటిని కూడా మంది చేస్తారు. చక్కని స్నాక్స్ అని చెప్పొచ్చు. ఇవి పిల్లలు ఎక్కువగా తింటారు. పిండిని ముద్దని సముద్రపు గవ్వల్లా వీటిని చేసి పాకంలో వేస్తారు. వీటితో



కావాలంటే కారం గవ్వలు కూడా చేయొచ్చు. వీటిని ఎక్కువగా గోవా, మహారాష్ట్రలో చేస్తారు.

ప్లమ్ కేక్.. క్రిస్మస్ కేక్స్ అనగానే ప్లమ్ కేక్ చాలా స్పెషల్. ఇది డ్రై ఫ్రూట్స్, నట్స్‌ని ఆల్కహాల్‌లో నానబెట్టిన దానిలో పిండి కలిపి చేస్తారు. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. లేదా బేకరీల్లో నుంచి తెచ్చుకుని చేయొచ్చు.

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..








మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌నే అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..

చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది. మీ ఆభరణాలని చింతపండు రసంలో నానబెట్టండి. తర్వాత ఓ చిన్న బ్రష్ తీసుకుని సబ్బుతో రుద్దాలి దీని వల్ల నగలు కొత్తవాటిలా మెరుస్తాయి.

నానబెట్టడం.. ముందుగా జ్యువెలరీని క్లీన్ చేయాలంటే సబ్బు నీటిలో నానబెట్టండి. ఇందుకోసం నీటిలో సబ్బుని కలిపి అందులో నానబెట్టండి. అయితే, రంగు పోతుందనేకునేవాటిని అందులో పెట్టొద్దు. బంగారు, వెండి నగల్ని మాత్రమే చేయాలి. తర్వాత చిన్న బ్రష్‌తో క్లీన్ చేయాలి. దీని వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.

# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..







మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు.

మందారపువ్వు.. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి..

దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

# రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

## ఏమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, నవంబర్ 16, మన సాక్షి:**



వెనకబడిన తరగుతులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందని శాసన మండలి సభ్యులు, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కోరారు.రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ నాయకులు తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందని కేంద్రప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందని చెప్పారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టించింది కేంద్ర ప్రభుత్వమని తెలిపారు.ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకుల పై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.బిల్లు ఆమోదం పొందే వరకు బీసీ నాయకులు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ రెండు నాలుకలా దొరణితో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని కోరారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు పరిచే విషయంలో ఏర్పడని ఆటంకం బీసీ రిజర్వేషన్లు అమలుపరిచే విషయంలో ఆటంక పరచడం తగదన్నారు. బీసీ సంఘం నాయకులు తమ్ముడబోయిన అర్జున్ మాట్లాడుతూ రిజర్వేషన్ అమల పరిచే వరకు ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచే విషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

**మిర్యాలగూడ, నవంబర్ 16,మన సాక్షి:**



కనీస వేతనం రూ:26 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ద క్లాత్ మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ లో పనిచేసే కార్మికుల చేత యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పది నుంచి 12 గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. రోజంతా కష్టపడిన కనీస వేతనం అందక వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపింగ్ మాల్స్ లో విధులు నిలబడి ఉండాల్సి ఉంటుందన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. పెరిగిన ధరలతో వేతనాలు సరిపోక సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వచ్చే వేతనం సరిపోక అప్పుల పాలవుతున్నారన్నారు.కనీసం కార్మికులు సంఘం పెట్టుకునే అవకాశం కల్పించకుండా ఒత్తడికి గురి చేస్తున్నారని చెప్పారు. క్లాత్ మర్చంట్ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. వర్కర్లు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కార్మికల పక్షాన సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డబ్బికార్ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా దైద దేవయ్య, ఉపాధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్,జె. గురువయ్య, సహాయ కార్యదర్శిగా రఘుకుమార్, వెంకటస్వామి, కోశాధికారిగా సుబ్బారావు లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వవెంకటేశ్వర్లుజిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతంరెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పరు శురాములు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, ఆ యూనియన్ నాయకులు దేవయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రన్ ఫర్ సోషల్ జస్టిస్

**మిర్యాలగూడ, నవంబర్ 16, మన సాక్షి:**



బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర పిలుపుమేరకు ఆదివారం పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర నుంచి సాగర్ రోడ్ లోని పూలే విగ్రహం వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో రన్ నిర్వహించినట్లు బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా బంటు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. డిసెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ కూటమిలో ఉన్నటువంటి ఇండియా భాగస్వామ్య పక్షాలు పార్లమెంట్లో బిజెపిని నిలదీయాలని, బీసీల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు రిజర్వేషన్ల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజవర్గ అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్,ప్రముఖ సామాజికవేత్త జాడి రాజు గారు, బీసీ విద్యార్థి సంఘం జేఏసీ అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్,వడ్డెర సంఘం నాయకులు వద్దిరాజ్ రాజ్ కుమార్, డివిఆర్ యాదవ్ యాదవ సంఘం జిల్లా నాయకులు అంజి బాబు యాదవ్ బీసీ సంఘం నాయకులు పి చైతన్య యాదవ్ యాదవ సంఘం యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, నవంబర్ 16,మన సాక్షి:**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామం కొండ్రెడ్డి పెంటయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తుర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,దారమోని గణేష్,ఐలా శేఖర్ గౌడ్,వీరపాకుల నాగరాజు, మట్టా కృష్ణయ్య,కొంగళ తిరుపతి, ప రిశరాములు,నరసింహ, మల్లేష్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

### జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్

**నారాయణపేట టౌన్, నంబర్ 16,మన సాక్షి :**



ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారనీ, మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయనీ పేర్కొన్నారు. మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్దికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగ చేస్తున్నారని అన్నారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలన్నారు.ప్రజలు అత్యాశకు పోవద్దని, గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయనీ ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు అని సూచించారు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వ విధానాలు అడ్డంకి



**నారాయణపేట టౌన్, నవంబర్ 16, మన సాక్షి :**

స్థానిక ఎన్నికలలో,విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలులో కేంద్ర ప్రభుత్వమే అడ్డంకిగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం విమర్శించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బీసీ జాగృతి సేన, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కు దగ్గర బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి వెంకటేష్ యాదవ్,జిల్లా అధ్యక్షుడు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయ సామాజిక న్యాయ ధర్మదీక్షకు మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి 42 శాతం రిజర్వేషన్లు ఎంతో దోహదకరం చేస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆర్డినేషన్ తెలంగాణ గవర్నర్ కు పంపిస్తే నేటి వరకు ఆ బిల్లును ఆమోదించడం లేదని జీవో నెంబర్ 9 తీసుకొచ్చి బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రయత్నించగా దానిని కోర్టు ద్వారా అడ్డుకునే అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వల్లనే బీసీలకు రిజర్వేషన్లు అమలు కావడం లేదని విమర్శించారు.బీసీల రిజర్వేషన్ల అమలు కోసం ఐక్య ఉద్యమాలు చేసి ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలి



**సూర్యాపేట,నవంబర్ 16,మన సాక్షి:**

బీసీలకు విద్య ,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్తో రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం ఉదయం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు ట్యాంక్ బండ్ నుండి ఎంజీ రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు బీసీ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ (మార్నింగ్ వాక్) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, టీజేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస రావులు మాట్లాడుతూ బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన జనాభా దామాషా ప్రకారం మేం ఎంతో మాకు అంత వాటాకై గత 40 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల అయోధ్య, ఆకుల లవకుశ, నేరెళ్ల మధు, బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్రా సంపత్ నాయుడు, నారబోయిన వెంకట్, కునుకుంట్ల సైదులు, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కోడి లింగ యాదవ్,తన్నీరు వాసుదేవ్,కందాల భాస్కర్, చిలువేరు నరసింహారావు, కోన యాదగిరి, మట్ట రమేష్ యాదవ్, పేరూరి రమణ, గట్ల సిద్ధప్ప, పల్స సైదులు గౌడ్, బత్తుల రమేష్, దూలం నగేష్,మిట్ట కోల యుగంధర్, బత్తుల దశరథ, పోలబోయిన కిరణ్, బడుగు లక్ష్మీనారాయణ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా యువకుడు మృతి

**వెల్దండ,నవంబర్ 16,మన సాక్షి:**



వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన కొంగళ్ళ శివ (26) ఆదివారం వ్యవసాయ పొలంలో మిగతా జీవిగా కనిపించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మధ్యాహ్నం వ్యవసాయ పనిముట్ల అవసరాలు నిమిత్తం బయలుదేరి వెళ్లాడు. రాత్రి గడిచిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. ఆదివారం ఉదయం వ్యవసాయ పొలంలో శివ శవమై కనిపించాడు అంటూ చుట్టుపక్కల రైతులకు తెలియడంతో వారందరూ బాధపడుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు అతనిని హతమార్చి పొలంలో వేసిపోయినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ చరిత్రను నలుదిశల చాటాలి



**నారాయణపేట టౌన్, నవంబర్ 16, మన సాక్షి :**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో గ్రంథాలయ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలంగాణ చరిత్ర అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ పోటిల్లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లైబ్రెరియన్ శిల్ప మాట్లాడుతు విద్యార్థుల మేదశక్తిని పెంచుతుందని సంస్కృతి సాంప్రదాయంతో పాటు జ్ఞానోదయం కలిగెందుకు ఈపోటీలు దోహద పడతాయని తెలంగాణ చరిత్ర ను నలుదిశల చాటాలని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రంథాల సిబ్బంది పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లాటరీల పేరుతో ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ కే.నరసింహ

**సూర్యాపేట,నవంబర్ 16,మన సాక్షి:**




స్థిరాస్తి భూములకు లాటరీలు నిర్వహిస్తూ ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కే. నరసింహ హెచ్చరించారు.జిల్లాలో అక్కడక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరికొంతమంది వ్యవస్థీకృతంగా ఏర్పడి “1000 కట్టు, ఫ్లాటుపట్టు” అంటూ లాటరీ నిర్వహిస్తున్నారని ఇది చట్టపరంగా నేరమని ఎస్పీ తెలిపారు. ఇది వ్యవస్థీకృతమైన ఆర్థిక మోసం అని అన్నారు. ఇలాంటివి పోలీసు దృష్టికి రావడంతో కొంతమందిని ఇలాంటివి మోసపూరితమైన ఆర్థిక నేరమని హెచ్చరించామని మల్ల ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే అలాంటి వారుపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి లాటరీలకు ప్రజలు డబ్బు కట్టి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

## జమ్గి (బీ) రిపేర్‌కు నోచని హ్యాండ్ పంప్

**కంగ్టి, నవంబర్ 16, మన సాక్షి :**



కంగ్టి మండలం జంగి(బీ) గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా అరకొరగా ఉందని గ్రామస్థులు ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. చేతి పంపులు, త్రీఫేజ్ మోటార్ (మోటార్ కాలిపోయి) రిపేర్లకు నోచుకోకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. వ్యవసాయ బోర్లు కూడా అందుబాటులో లేకపోవడంతో ఎవరికి చెప్పిన నీటి సమస్య తీర్చకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో గ్రామ ప్రజలు ఉన్నారని గ్రామ యువకులు అన్నారు.

# కవిత నోరు అదుపులో పెట్టుకోవాలి

## హరీష్ రావును విమర్శించే స్థాయి నీకు లేదు : మాజీ జడ్పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి

**నల్గొండ,నవంబర్ 16,మన సాక్షి:**

కవిత నోరు అదుపులో పెట్టుకోవాలి, హరీష్ రావును విమర్శించే అర్హత స్థాయి నీకు లేదని, మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవితపై ఫైర్ అయ్యారు.ఆదివారం బి ఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,హరీష్ రావు 2001 నుండి నిఖార్సయిన ఉద్యమకారుడని ఎన్నో అటుపోట్లు పడుతూ పోరాటం చేసిన వ్యక్తి హరీష్ రావుఅనీ హరీష్ రావు, క్యారెక్టర్ పై కవిత సర్టిఫికెట్ ఇవ్వనవసరం లేదన్నారు.హరీష్ రావు పోరాటం చేస్తున్నప్పుడు కవిత ఎక్కడో విదేశాల్లో ఉంది ఇప్పుడు కవితకు కాంగ్రెస్ పార్టీ వాల్లమో మంచి అయ్యారు. బిఆర్ఎస్ పార్టీ వాల్లేమో చేదు అయ్యారునువ్వు ఎవరి చేతిలో కీలు బొమ్మగా మారావో అందరికి అర్థం అవుతుంది అన్నారు. కేటీఆర్ పై పై,హరీష్ రావు పై, జగదీష్ రెడ్డి పై పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నావ్ ఇక ఊరుకునేది లేదు.నీకు అసలు మనస్సాక్షి ఉందా, నీకు నువ్వు ప్రశ్నించుకోరేవంత్ మాట్లాడిన మాటలే నువ్వు మాట్లాడుతున్నావ్ కాంగ్రెస్ ఎజెండా, ని ఎజెండా ఒకటేగానే ఉందని ప్రశ్నించారు. కుట్రలు పన్ని హరీష్ రావు ని ఒంటరి చేయాలని కుట్ర చేస్తున్నావ్ ని జాగృతి ఎక్కడ లేదు మా కార్యకర్తలు



నాయకులు కష్టపడి నీకు హారతులు పట్టి నీకు గుర్తింపు వచ్చేలా కష్టపడ్డాంఇవ్వాళ నీకు టిఆర్ఎస్ అంటే పడటం లేదు హరీష్ రావు పై ఇంకోసారి అబద్ధాలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి,నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,కొండూరు సత్యనారాయణ మైనం శ్రీనివాస్, దోటి శ్రీనివాస్, జమాల్ ఖాద్రి,యుగంధర్ రెడ్డి, బొజ్జ వెంకన్న, గుండెబోయిన జంగయ్య, సందీప్ రెడ్డి గంజి రాజేందర్ భీపంగి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ అటెండర్ పోస్ట్ దరఖాస్తులు ఆహ్వానం

**అడవిదేవులపల్లి,నవంబర్ 16,మన సాక్షి:**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్ట్ భర్తీకి మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఓ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి,అర్హత ఉన్న మహిళా అభ్యర్థులు ఈ నెల 18 వ తారీకు వరకు కేజీబీవీ అడవిదేవులపల్లిలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు.


## నేటి నుండి పత్తి కొనుగోలు నిరవదిక బంద్

**నారాయణపేట టౌన్, నవంబర్ 16,మన సాక్షి:**

ఉమ్మడి పాలమూరు జిల్లా లో ఈ నెల 17 నుంచి పత్తి కొనుగోలు బంద్ పాటిస్తున్నట్లు పత్తి అసోసియేషన్ ఉమ్మడి పాలమూరు,రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు పోతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సి సి ఐ సి ఎండి,ఇతర అధికారులతో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో ఈ నెల 17 నుంచి నిరవధిక సమ్మె బంద్ కొనసాగుతుందని తెలిపారు. ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రావి ఆకుపై 'నేషనల్ ప్రెస్ డే

**కంగ్టి, నవంబర్ 16, మన సాక్షి :**



ప్రపంచ పత్రికా దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన రావి ఆకుపై కలం, 'నేషనల్ ప్రెస్ డే' అనే అక్షరాలను అద్భుతంగా చిత్రించి ఆవిష్కరించారు. సమాజ శ్రేయస్సుకై పాత్రికేయులు నిస్వార్థంగా, నిర్భయంగా నిజాన్ని చాటి చెబుతున్నారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పాత్రికేయులందరికీ శివకుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## పంచముఖ శ్రీ విఘ్నేశ్వరుని దర్శించుకున్న చమర్తి



**రామసముద్రం,నవంబర్ 16,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా ఆదివారం రాజంపేట నియోజకవర్గ ఎంజీపురం గ్రామపంచాయతీ రాజీవ్ స్వగృహ నందు శ్రీ పంచముఖ విఘ్నేశ్వరుని దేవాలయం నందు హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వారు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు మేడికొండు రవి నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, జవ్వాజి మోహన్, కట్టా కృష్ణ, రమేష్,రుద్ర,తెలుగు యువత నాయకులు పాండురాజు, తేజల ఆనంద్, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ సభ్యులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు .

## బీసీలకు సామాజిక న్యాయం కోసం రన్ ఫర్ సోషల్ జస్టిస్

**నల్లగొండ, నవంబర్ 16, మన సాక్షి:**



నల్లగొండలో రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు ఆదివారం ఎన్జీ కాలేజీ గ్రౌండ్లో ఉదయం రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమము నల్లగొండ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు యువకులు, విద్యార్థులు ఉద్యోగులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమం జిల్లా జేఏసీ చైర్మన్ చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో జరిగినది,ఈ సందర్భంగా చక్ర హరి రామరాజు మాట్లాడుతూ తరతరాలుగా బీసీలు సామాజికంగా అన్ని రంగాలలో వివక్షతకు దోపిడీకి గురవుతూనే ఉన్నారని, దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన నేటికీ బీసీల కు చట్టబద్ధమైన రిజర్వేషన్లు లేవు కేంద్రంలో ఒక మంత్రిత్వ శాఖ లేదని,ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు లేవు అనీ సమాజంలో అన్ని వర్గాలకు వారు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పొందుతున్నారు కానీ, బీసీ లు మాత్రం వారి జనాభా దామాషా ప్రకారం ఏ రంగంలో కూడా వారి వాటా వారికి దక్కటం లేదు ఇది బీసీల పట్ల జరుగుతున్న తీరని అన్యాయము, స్వతంత్ర భారతదేశంలో ఇదా సామాజిక న్యాయం అన్నారు బీసీలు ఇప్పటికైనా మేల్కొని ఐక్యంగా మన హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అంటే స్వతంత్ర భారతదేశంలో అన్ని వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ పారిశ్రామిక మిగతా అన్ని రంగాల్లో వారి వాటా వారికి దక్కాలి అది ఒక్క బీసీలకు మాత్రమే దక్కడం లేదు సామాజిక న్యాయం జరగటం లేదు.బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో శంకర్ ముదిరాజ్, కాసోజు విశ్వనాథం, నకరికంటి కాశయ్య గౌడ్,రాములు, జె ఇంద్రయ్య, కంది సూర్యనారాయణ, నాగులపల్లి శ్యాంసుందర్, కేశవులు, సాయిబాబా, జెల్లా ఆదినారాయణ, వెంకటేశ్వర్లు పసుపులేటి సీతారాములు కొల్లోజు సత్యనారాయణ భాస్కర్, కాసోజు శంకరాచారి, చిన్న శంకరాచారి, ఉద్యోగుల సంఘం నుండి సమీర్ శంకర్, మహిళా సంఘం మాధవి విద్యార్థి సంఘం నల్ల మధు యాదవ్ శివ లింగస్వామి గౌడ్ నగేష్ బి శివ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో 18 మెట్ల అయ్యప్ప పడిపూజ



**గరిడేపల్లి,నవంబర్ 16,మన సాక్షి:**

మండల పరిధిలో గడ్డిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో గడ్డిపల్లి మాజీ ఎం పీ టీసీ మేకల శోభన్ బాబు ధర్మపత్ని స్రవంతి, మేకల శోభన్ బాబు 18వ మహా పడిపూజ ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిపినారు. ఉదయం వేద పండితులు ఇటువంటి సత్యనారాయణ శర్మ విగ్నేశ్వర హెూమం నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయం లో దేవాలయ నిర్మాణ కర్త డాక్టర్ రామినేని వీరయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ బచ్చు వెంకటేశ్వర్లు గురుస్వాముల ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించినారు. గరిడేపల్లి, నేరేడుచర్ల, పెన్ పహాడ్, మండలాల నుండి వచ్చిన మాలాధారణ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమము అన్నదాన ప్రభు మేకల శోభన్ బాబు స్రవంతి నిర్వహించినారు. గడ్డిపల్లి గ్రామ ప్రజలకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. రాత్రి సమయంలో పూజ నిర్వాహకులు చిల్లపల్లి శ్రీనివాస్ గురు స్వామి, నారాయణ వెంకటరెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామివారికి విశేష అలంకరణ చేపట్టారు. అయ్యప్ప స్వామివారికి 18 మెట్ల మహా పడిపూజ, అయ్యప్ప స్వామి అభిషేకాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గురుస్వామి సిరికొండ వెంకటరామన్, దేవాలయం చైర్మన్ బచ్చు వెంకటేశ్వర్లు రామ కల, అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములు,గురుస్వాములు గడ్డిపల్లి,ఎర్రకుంట ,రాఘవపురం వివిధ గ్రామాల భక్తులు భక్త బృందం వారు పాల్గొన్నారు.

## రైతులు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలి

**సూర్యాపేట, నవంబర్ 16,మన సాక్షి:**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో ఈనామ్ 2.0 ప్రారంభమవుతున్నందున రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకునేందుకు మార్కెట్ యార్డుకు వచ్చేప్పుడు తప్పకుండా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వెంట తెచ్చుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం.డి.ఫసీయోద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు మార్కెట్ యార్డుకు వచ్చినప్పుడు గేట్ ఎంట్రీ చేయించి లాట్ ఐడి తీసుకునేందుకు రైతు ఫోన్ నెంబర్ తో పాటు ఆధార్ కార్డు తీసుకొచ్చి నమోదు చేయిస్తే లాట్ ఐడి జనరేట్ అవుతుందని లేని పక్షంలో లాటి ఐడి ఇవ్వడానికి వీలు కాదన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కమీషన్ దారులు తమ కల్లంను వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకానికి తీసుకొచ్చే రైతులకు ఫోన్ నెంటర్, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించాల్సిందిగా కోరారు.

## సామినేని హంతకుల తేల్చేవరకూ పోరాటం

### - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు

**ఖమ్మం, నవంబర్, 16.మన సాక్షి:**



సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతుసంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష, కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు హెచ్చరించారు.ఖమ్మం సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రజాస్వామ్య, ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు, ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని, నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు, అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అఖిలపక్షాలు,ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు. సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు.హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేశారని ఆరోపించారు రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయా, ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా, ఆర్థిక సమస్యలు ఏమున్నాయి,రామారావు కుమారులు, కుమార్తె, మనవళ్లు, మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో వారికి శత్రువులు ఎవరున్నారు, అని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆమలూరు-చేపూరు కల్వర్టుకు మరమ్మత్తులు

**గుర్రంపోడు, నవంబర్ 16,మన సాక్షి:**



నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల పరిధిలోని ఆమలూరు, చేపూరు గ్రామాల మధ్య రాకపోకలు సాగించే కీలక రొడ్డులో ఉన్న కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో ఇరు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. ఈ సమస్యపై నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మరమ్మతులు చేపట్టారు. దీంతో నేటి ఉదయం నుండి రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ బావి దగ్గరికి పోవడానికి ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు.రవాణా ఇబ్బందులపై స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి వెంటనే మరమ్మత్తులు చేయమని ఆదేశించారు. ప్రభుత్వం నుండి శాశ్వత నిర్మాణం చేపట్టే వరకు నిధుల మంజూరు, టెండర్ ప్రక్రియ వంటి వాటికి సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రజల తక్షణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక మరమ్మతులు చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం ఉదయమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పర్యవేక్షణలో మొత్తం దెబ్బతిన్న భాగాన్ని పూడ్చి, రోడ్డును చదును చేశారు.కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే మరమ్మతులు పూర్తి కావడంతో సోమవారం ఉదయం నుండి యథావిధిగా రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రెండు గ్రామాల ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెంటనే గుర్తించి పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి, మరమ్మతుల్లో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ నాయకులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైష్ణవి ట్యుటోరియల్ 17వ వార్షిక దినోత్సవం

**తుర్కపల్లి, నవంబర్ 16,మన సాక్షి:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ 17వ వార్షికోత్సవాన్ని, బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయుడు దుగ్యాల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదివే ముఖ్యమని, చదువు తోనే రాబోవు కాలంలో అనేక రకాల ఉద్యోగాలు సంపాదించవచ్చని అన్నారు. వైష్ణవి ట్యుటోరియల్ లో చదువుకొని చాలామంది విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా స్థిరపడ్డారని ట్యుటోరియల్ యాజమాన్యాన్ని అభినందించారు. జీవితంలో మంచిగా స్థిరపడి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గుర్తించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్ వ్యవస్థాపకులు కూరేళ్ల కల్పన నాగరాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు రాయితీ ఉలవల కోసం రిజిస్టర్ చేసుకోవాలి

**రామసముద్రం,నవంబర్ 16,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలానికి రాయితీ పై ప్రభుత్వం 300క్వింటాళ్లు ఉలవలు కేటాయించడం జరిగిందని ఏ.ఓ జాఫర్ తెలిపారు. ఉలవలు కొరకు సంబంధిత రైతు సేవ కేంద్రంలో రిజిస్టర్ చేసుకొనవాలని సూచించారు.అలాగే జింక్ సల్ఫేట్, ఫాస్పరస్ బ్యాక్టీరియా, పొటాష్ రైతు సేవ కేంద్రం నందు అందుబాటులో ఉందని, కావాల్సిన రైతులు, సంబంధిత రైతు సేవ కేంద్రం నందు రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు.

# కొరవడిన మౌలిక వసతులు

## ఐకెపిలో సౌకర్యాల కల్పనలో నిర్వాహకుల నిర్లక్ష్యం



**తుంగతుర్తి,నవంబర్ 16, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించవలసిన బాధ్యత ఐకెపి కేంద్రాల నిర్వాహకులకు ఉంటుంది కానీ వారు ఆ బాధ్యతను నెరవేర్చడం లేదు దాన్యం కొనుగోలు కేంద్రాలలో మంచి నీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం టెంటు వాచ్మెన్ హెల్త్ కిట్లు మొదలైన మౌలిక వసతులు కల్పించాలి వాటితోపాటు ప్రతి కేంద్రానికి 15 టర్పోళ్లను రైతులకు ఇవ్వాలి నిర్వాహకులు చిన్నచిన్న గుడిసెలు వేశారు. దీంతో రైతులకు టర్బల్లు అందకుండా పోయాయి తుంగతుర్తి మండలంలోని ప్రభుత్వ 23 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది ఒకటి రెండు కేంద్రాలకు తప్ప ఏ కేంద్రానికి కూడా మౌలిక వసతులు లేవు దీంతో రైతులు మంచినీటి కోసం నీడ కోసం ఇబ్బందులు పడుతున్నారు రాత్రిపూట వాచ్మెన్లు లేకపోవడంతో రైతులే ధాన్యం బస్తాల కోసం కాపులు కాస్తున్నారు అధికారులు పర్యవేక్షణలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్ని వసతులు కలిగి ఉండాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని రోజుల క్రితం ముందా తుఫాన్ తో అతలాకుతలమై రైతు పొలాలు అడ్డం పడిపోయి వాటిని వర్షపు నీటిలో మొలకలు వచ్చినప్పటికీ వదిలివేశారు చాలా నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వరి పొలాలు వర్షం గాలికి అడ్డం పడిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

### సౌకర్యాలు కల్పించాలి:

తుంగతుర్తి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు మౌలిక వసతులు కల్పించలేదు కేంద్రాలలో నుంచి నీటి సౌకర్యం హెల్త్ కిట్లు విద్యుత్ సౌకర్యాలు కల్పించలేదు నైట్ వాచ్మెన్ కూడా పెట్టే పరిస్థితి లేదు.మా ధాన్యాన్ని మేమే కాపులాగా కాంటవేసిన బస్తాలకు కూడా లారీలో ఎగుమతి వరకు మేమే బాధ్యులమని ఐకెపి కేంద్ర సంఘం ద్వారా సభ్యులు మాపై నే విధించారు అయినప్పటికీ 15 రోజులు మా ధాన్యాన్ని ఆరబోసి గాలిమరతో పట్టినా కానీ మ్యాచ్ వచ్చినంక కాంటాలు వేయడం లేదు కాంటల్ వేసిన రైతుకు ఎన్ని కింటాలు అనే చిట్టిని కూడా ఇవ్వడం లేదు మిల్లు వద్దకు వెళ్ళినంక మా ధాన్యం బాగాలేదు అని కటింగ్ చేస్తున్నారు ఇక మేము ఏమి చేయాలి..మా బాధలు పట్టించుకోరా..?

రైతు:తడకమల నరసయ్య

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



**సూర్యాపేట,నవంబర్ 16,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శబరి నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ (ఆర్ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంను ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ చే అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త దేవతా ప్రార్థన, గణపతి, సుబ్రహ్మణ్య స్వామిపూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యము, కర్పూర హారతి, శ్రీ అయ్యప్ప స్వామిపూజ, శ్రీ అయ్యప్ప స్వామి అధాంగ పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, దీపము, నైవేద్యము, హారతి, శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోష, అయ్యప్ప స్వామికి 18 రకాల కలశాలతో అభిషేకము, 18 రకాల పాలు, పెరుగు, నెయ్యితో అభిషేకాలు చేశారు. అనంతరం పుష్పాభిషేకం,స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి పడి పూజను నిర్వహించి పడిని వెలిగించారు.అనంతరం మంత్రపుష్పం, ఆత్మ ప్రదక్షణ, భూతనాధ సోత్ర రత్నావళి, మంగళ హారతి, క్షమాపణ మంత్రాన్నితో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, అల్పాహార ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పడి పూజలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి అంజద్ అలి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బైరు శైలేందేర్ గౌడ్, కుంభం రాజేందర్, డీసీసీ కార్యదర్శి రుద్రంగి రవి, అయ్యప్పస్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, కార్యదర్శి ఎలుగురి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, గురుస్వాములు, జె పి టి మారం సాయి వెంకటేశ్వర్ రావు, గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి,, వెంకట్ రెడ్డి, రంగు ముత్యంరాజు, వీరబ్రహ్మ చారి, కదారి వెంకన్న, సంపత్, సుంకాని శ్రీనివాస్, నరేందర్ నాయుడు, జనార్ధన్, రాపర్తి మహేష్, రాంబాబు, పలువురు స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కత్తితో దాడి నిందితుడి అరెస్ట్.. కోర్టుకు తరలింపు..!



**రామసముద్రం,నవంబర్ 16,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా పెద్దకురప్పల్లె గ్రామంలో యువకుడిపై కత్తితో దాడి చేసిన కేసులో అరెస్టైన నిందితుడిని పోలీసులు ఆదివారం చట్టపరమైన చర్యల కోసం కోర్టుకు తరలించారు. ఘటన జరిగిన వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి నిందితుడిని పట్టుకున్నారు. వైద్య పరీక్షలు పూర్తి చేసిన అనంతరం అతన్ని కోర్టులో హాజరు పరిచారు. ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ నేరస్తులపై ఎటువంటి ఉపేక్ష ఉండదని,చట్టపరమైన చర్యలు వుంటాయన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**వెల్దండ,నవంబర్ 16,మన సాక్షి:**

వెల్దండ మండలంలోని రైతు వేదికలో ఈనెల 17న సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులందరూ వెల్దండ రైతు వేదిక వద్దకు మధ్యాహ్నం 02:00గంటల వరకు లబ్ధిదారులందరూ హాజరై చెక్కులు తీసుకోగలరని ఆయన పేర్కొన్నారు.

## కార్మికుల సమస్యల సాధన కోసం ఉద్యమించాలి




**శాలిగౌరారం,నవంబర్ 16,మన సాక్షి:**

కార్మికులు తమ సమస్యల సాధన కోసం,ఐక్యత కోసం ఉద్యమించాలని తెలంగాణ కార్మిక సమైఖ్యా నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మస్తాన్ కోరారు. తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రామన్న ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి యాతాకుల ఈశ్వర్ నేతృత్వంలో ఆధ్వర్యంలో ఆదివారం శాలిగౌరారం మండల కేంద్రంలోని పెర్కకొండారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ కార్మికుల సమైక్య కరపత్ర ఆవిష్కరణ చేశారు. హలో కార్మిక.. చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నవంబర్ 27న జరిగే కార్మికుల సభకు తెలంగాణ రాష్ట్ర కార్మికుల అన్ని సామాజిక వర్గాల కార్మిక శక్తులు ఈ సభను విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవరకొండ మస్తాన్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ మద్దతుగా పోరాటం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొబ్బిలి జానీయాదవ్, దేవరకొండ కృష్ణ, దేవరకొండ లక్ష్మణ్,మేదర రవికుమార్,యాతాకుల అంజయ్య, దేవరకొండ బిక్షమయ్య,మహమ్మద్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయనిర్మాణం విగ్రహ ప్రతిష్ట

**రామసముద్రం,నవంబర్ 16,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని కర్ణాటక భార్డర్ లోని కురుబురు గ్రామంలో నూతనంగా అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభం విగ్రహ ప్రతిష్ట కనులు పండువగా నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వామి దేవాలయాన్ని బిజెపి నారాయణ రాజు సొంత నిధులు రాజకీయ నాయకులు,ప్రముఖులు గ్రామస్థులు సహాయ సహకారాలతో నూతనంగా ఆలయాన్ని నిర్మించి ఆదివారం విగ్రహప్రతిష్ట చేశారు. వేకువ జామున అర్చకులు వేదమంత్రాలతో కళశారాధన, హెూమాలు నిర్వహించి బ్రహ్మ ముహూర్తంలో విగ్రహ ప్రతిష్టించారు. ఆలయ పునః ప్రతిష్టకు రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అధికారులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి బెంగళూరు గానిగరల్లి రవికుమార్ రాజు (బాబు )రాధ, వల్లాల దర్శన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామి ఆలయ ధర్మ కర్త నారాయణ రాజు ధర్మపత్ని కరుణ కుమారుడు రాజా ఘనస్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రవి కుమార్ మాట్లాడుతూ కురుబురు గ్రామంలో బిజెపి నారాయణరాజు ఆధ్వర్యంలో ప్రజల బాగస్వామ్యంతో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందని, అందులో తాము పాల్గొనడం సంతోషంగా ఉందని ఆ అయ్యప్ప ఆశీస్సులతో గ్రామ ప్రజలతో పాటు అందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రతిఒక్కరి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్,రాధ, రాజ, దర్శన్ రాజకీయ ప్రముఖులు, అధికారులు,బంధువులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్ట లో పాల్గొన్న భక్తులకు నారాయణ రాజు,కరుణ రాజ కుటుంబ సభ్యులఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

## 3 వార్డు చీకట్లో...నిద్రపోతున్న మున్సిపల్ యంత్రాంగం!



**దేవరకొండ,నవంబర్ 16,మన సాక్షి :**

దేవరకొండ పట్టణంలోని మూడవ వార్డు పరిధిలోని శాలిబండ గజినగర్ కొత్త రోడ్డు వెళ్లే దారిలో నివాసాల మధ్య ఉన్న వీధి స్తంభాలకు గత రెండు నెలలుగా వీధి దీపాలు వెలగక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పౌరులు పడుతున్న ఈ చీకటి కష్టాలపై మున్సిపల్ అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**దృష్టికి తెచ్చినా...పట్టించుకునే నాథుడే లేడు..!:**

మూడవ వార్డు శాలిబండ, ఆదిత్య నగర్ గజినగర్‌కు వెళ్లే ఈ కొత్త రోడ్డు నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే మార్గం. వీధి దీపాలు లేకపోవడం వల్ల ఈ ప్రాంతం రాత్రివేళల్లో అంధకారంలో మునిగిపోతోంది. దీంతో స్థానికులు ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు పాములు ఇతర క్రిమికీటకాల భయంతో వణుకుతున్నారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో దారి దోపిడీ దొంగలు ఆకతాయిల బెడద కూడా పెరుగుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై స్థానిక ప్రజలు ఇప్పటికే రెండు నెలల క్రితం మున్సిపల్ అధికారులకు పలుమార్లు సమర్పించినా కనీసం సమస్యను పరిశీలించేందుకు కూడా ఎవరూ ముందుకు రాలేదని వారు ఆవేదన చెందుతున్నారు.

నిబంధనల ప్రకారం దేవరకొండ పురపాలక సంఘం పరిధిలో మొత్తం 20 ఎన్నికల వార్డులు ఉన్నాయి. అందులో మూడవ వార్డు ఖచ్చితంగా పట్టణంలోనే అంతర్భాగం. కానీ ఒక వార్డులో కనీస మౌలిక వసతి అయిన వీధి దీపాల సమస్యను రెండు నెలలు గడుస్తున్నా పరిష్కరించలేని దుస్థితిని చూస్తుంటే అసలు ఈ మూడవ వార్డు పట్టణంలో ఉందా లేక అధికారుల దృష్టికి దూరంగా ఉందా? అనే సందేహం ప్రజల్లో బలపడుతోంది.మున్సిపల్ యంత్రాంగం ఇకనైనా కళ్లు తెరిచి చీకట్లో ఉన్న శాలిబండ, ఆదిత్య నగర్, గజినగర్ కొత్త రోడ్డు ప్రాంతంలో తక్షణమే వీధి దీపాలను ఏర్పాటు చేసి కాలనీవాసుల భయాందోళనలను తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు

## పోలీసు కుటుంబం మంచి సోదరున్ని కోల్పోవడం బాధాకరం



**సూర్యాపేట,నవంబర్ 16,మన సాక్షి:**

నాగారంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ మృతి దేహాన్ని జిల్లా ఎస్పీ కే.నరసింహ ప్రభుత్వ ఆసుపత్రి లో సందర్శించి పూలమాల వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కమలాకర్ మృతి చెందడం చాలా బాధాకరం అని,ఈ సంఘటన చాలా దురదృష్టకరం, కమలాకర్ మంచి సర్వీస్ రికార్డు కలిగిన వ్యక్తి అని ఒక మంచి పోలీస్ను కోల్పోయాం అని ఎస్పీ నరసింహ ఆవేద వ్యక్తం చేశారు. కమలాకర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని, కమలాకర్ ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళతాము అన్నారు. పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజల రక్షణలో, సమాజ రక్షణలో ప్రాణాలు పణంగా పెట్టీ నిరంతరం పని చేస్తున్నారన్నారు. విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పి వెంట డీస్పీ ప్రసన్న కుమార్, సి ఐ నాగేశ్వర రావు, సి ఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ ఉన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య కార్తీక వన మహోత్సవం



**తుంగతుర్తి,నవంబర్ 16,మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల ఆర్యవైశ్య సంఘ సభ్యులంతా కార్తీక వన మహోత్సవ కార్యక్రమాన్ని మామిడి తోటలో ఆర్యవైశ్య మహిళా బృందమంతా ఉసిరి చెట్టుకు పూజలు చేసి పసుపు కుంకుమ పూలతో నైవేద్యాలతో ఘనంగా పూజలు నిర్వహించి ఆ తదుపరి మండల ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘ ఏకగ్రీవ అధ్యక్షునిగా నూతన అధ్యక్షునిగా ఈగ నాగన్న ను ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా గుండా శ్రీనివాస్ ట్రెజరీ మాశెట్టి వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు పాల్గొని మహిళ ఆర్యవైశ్య సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు అదేవిధంగా ఆర్యవైశ్య యువత కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గుప్త వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు కూడా అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా ప్రతినిధులు తాడికొండ సీతయ్య ఈగ లక్ష్మయ్య బండారు దయాకర్ ఓరుగంటి అంతయ్య శ్రీనివాస్ గోపవరపు సత్యనారాయణ గుమ్మడవెల్లి సోమన్న గుమ్మడవెల్లి శ్రీనివాస్ తాళ్లపల్లి సత్యనారాయణ తల్లాడ శ్రీనివాస్ భిక్షమయ్య ఆమంచి సోమన్న బండారి శేషు సురేష్ పలు గ్రామాల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పై రగడ..!

## ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితిపై మాజీ ఎమ్మెల్యే ఫైర్

**గుర్రంపోడ్, నవంబర్ 16, మన సాక్షి:**




నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,నోముల భగత్ ఆదివారం గుర్రంపోడు మండలంలోని జూనూతుల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కంచర్ల ఇంద్రా రెడ్డిని,మండల కేంద్రానికి చెందిన సయ్యద్ బాబాను పరామర్శించారు. అనంతరం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, స్థానిక కాంగ్రెస్ నాయకులపై, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను ఆదివారం గుర్రంపోడు మండలంలోని ఆములూరు గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి పనులను పర్యటించి ప్రారంభిస్తానని ముందుగానే పార్టీ శ్రేణులకు, ప్రజలకు తెలియజేశానని నోముల భగత్ తెలిపారు. అయితే, ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం అర్ధరాత్రికి అర్ధరాత్రి హడావుడిగా బ్రిడ్జిపై అరకొరగా మట్టి పోసి పనులు ప్రారంభమైనట్లు డ్రామా ఆడారని ఆరోపించారు.మేం ప్రారంభిద్దామనుకున్న పనులను రాత్రికే మీరు మట్టి పోయాల్సిన అవసరం ఏముంది? మీరు నిజంగానే పనులు చేయాలనుకుంటే, మండలంలో ఇంకా చాలా పెండింగ్‌లో ఉన్న పనులు ఉన్నాయి, వాటిని పూర్తి చేయండి," అని భగత్ సవాలు విసిరారు. కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన, గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు సిగ్గు పడాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని విమర్శించారు. నియోజకవర్గంలోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల జరిగిన సంచలన ఘటనపై కూడా నోముల భగత్ స్పందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 17 మంది చిన్నారులకు ఇంజెక్షన్ వికటించి తీవ్ర అస్వస్థతకు గురైన విషయాన్ని ప్రస్తావించారు."హాస్పిటల్లో చిన్న పిల్లల పరిస్థితి చూస్తే చాలా బాధేస్తోంది. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే (జైవీర్ రెడ్డి) నిద్రపోతున్నారా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఆసుపత్రిలో మందులు, కనీస వైద్య సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయని, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటన ప్రభుత్వ వైద్య వ్యవస్థ పనితీరుకు నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు,మండల సీనియర్ నాయకులు,వివిధ హోదాలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# ముఫ్తి జావిద్ హుస్సేన్ ఖాస్మి కన్నుమూత

## ముస్లిం సమాజానికి తీరని లోటు

**దేవరకొండ నవంబర్ 15 మనసాక్షి :**



దేవరకొండ ఆధ్యాత్మిక ధార్మిక రంగంలో దశాబ్దాల పాటు వెలుగును పంచిన మహోన్నత వ్యక్తిత్వం జామియాతుల్ ఉలేమా నేత ముస్లిం మత పెద్ద ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి సహాబ్ అకాల మరణం దేవరకొండ యావత్ ముస్లిం సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు.ధార్మిక వేత్తగా మార్గదర్శిగా ముఫ్తి జావిద్ హుస్సేన్ ఖాస్మి సహాబ్ కేవలం మత పెద్దగా మాత్రమే కాకుండా ఈ ప్రాంతంలోని ముస్లింలకు ఆధ్యాత్మిక గురువుగా సమస్యా పరిష్కర్తగా మార్గదర్శిగా విశేష సేవలందించారు. ఆయన నేతృత్వంలో జామియాతుల్ ఉలేమా అనేక ధార్మిక సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించింది.తన ప్రసంగాలలో తరచూ సామాజిక సామరస్యాన్ని, ఐక్యతను చాటిచెప్పిన ఆయన నిరుపేద కుటుంబాలకు విద్యార్థులకు అనాథలకు నిశ్శబ్దంగా చేసిన సేవలు అనల్పం.

ధార్మిక విద్యకు కృషి:
ఇస్లామిక్ విజ్ఞానంపై ఆయనకు గల లోతైన పట్టు యువతకు ధార్మిక విద్యను అందించడంలో ఆయన చూపిన అంకితభావం ఎందరికో ఆదర్శం.సర్వజన ఆమోదం: అన్ని వర్గాల ప్రజలు, ఇతర మతాల పెద్దలతో ఆయనకు ఉన్న గౌరవపూర్వక సంబంధాలు ఆయన నిస్వార్థ సేవకు నిరాడంబరతకు నిదర్శనం.

తీరని లోటు:
ముఫ్తి సహాబ్ మరణం దేవరకొండలో ఒక శకానికి ముగింపు పలికినట్లయింది. ఆయన చేసిన సేవలు ఆయన ఆధ్యాత్మిక ఉపదేశాలు ఈ ప్రాంత ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ఆయన మృతి పట్ల స్థానిక రాజకీయ, సామాజిక, ధార్మిక ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు ఈ ప్రాంత ముస్లిం సమాజానికి ముఖ్యంగా జామియాతుల్ ఉలేమాకు తీర్చలేనిది అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మృతదేహాన్ని సోమవారం ఉదయం దేవరకొండలోని వారి నివాసానికి తరలించనున్నారు. అనంతరం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# మాల మహానాడు రాష్ట్ర స్థాయి మహాసభకు హాజరైన నాయకులు



**రామసముద్రం,నవంబర్ 16,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా యస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మదనపల్లి లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి %డ%మాల మహానాడు మాజీ మండల ప్రెసిడెంట్ అంబరీష్, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ భాస్కర్, అరికెల పంచాయతీ,టి డి పి జనరల్ సెక్రటరీ వీరనాల పవన్ కుమార్, అనప్పల్లె చంద్ర,అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ (మేస్త్రి)శంకర,శ్రీకాంత్,రామాంజలు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి

**వేములపల్లి,నవంబర్ 16,మన సాక్షి:**



మండలం కేంద్రంలోని ఆదివారం మధ్యాహ్నం సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాకు చెందిన బొట్టు పాలెం శ్రీనివాస్ రావు (35) నెంబర్ టిఎన్ 14 ఆర్ 9564 గల ద్విచక్ర వాహనంపై ప్రకాశం జిల్లా నుండి హైదరాబాదు వైపు వెళుతుండగా వేములపల్లి మండల కేంద్రంలో బస్టాండు ప్రధాన కూడలి వద్ద పల్సర్ బైక్ ఢీకొనగా రోడ్డు మధ్యలో పడిన వెంటనే వెనకనుంచి అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ అతనిపై పొట్టపై దూసుకు వెళ్ళింది. ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టరు ను ఇసుకబావిగూడెం గ్రామానికి చెందినగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని స్థానిక పోలీసులు మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. కాగా మృతుడుకి భార్య, అబ్బాయి, పాప,అని తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఆర్యవైశ్య,కమ్మ సంఘాల వనభోజన మహోత్సవం



**శేరిలింగంపల్లి,నవంబర్ 16,మన సాక్షి:**

ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహ భావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో ఆర్యవైశ్య సంఘం వారి వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు.కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు.ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, అన్ని విధాలుగా అందరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం,సభ్యులు, ప్రతినిధులు, సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉచిత సామూహిక వివాహాలు పేదలకు వరం



**వెల్దండ నవంబర్ 16, మన సాక్షి:**

వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి అచ్చంపేటలో జరిగిన సామూహిక వివాహ మహోత్సవంలో పాల్గొని ఉచిత సామూహిక వివాహాలు పేదలకు వరం అని అన్నారు. ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించిన 63 జంటల సామూహిక వివాహ మహోత్సవంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ , అనురాధ లతో వెల్దండ ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి , మిరియాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# తడ్కల్ హాస్టల్ విద్యార్థులకు వన భోజనం



**కంగ్టి, నవంబర్ 16, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం తడ్కల్ ఎస్సీ బాలుర వసతి గృహం ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.వార్డెన్ సంతోష్ జాదవ్ పర్యవేక్షణలో వ్యవసాయ క్షేత్రంలో హాస్టల్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో విద్యార్థులు వన భోజనం నిర్వహించారు.ఈ సందర్భంగా చికెన్ బిర్యానీ, సాంబార్, స్వీట్‌తో పాటు పలు రుచికరమైన వంటకాలను విద్యార్థులు ఆరగించారు. అనంతరం ఆటపాటలతో, వినోద కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది కృష్ణ జైపాల్, విద్యార్థులు ఉన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి రాజనర్సింహ..!



**టేక్మాల్,నవంబర్ 16,మన సాక్షి:**

టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాదులూరు గ్రామానికి చెందిన విఠల్ గౌడ్ పెద్ద కుమారుడు వెంకటేష్ గౌడ్ ఇటీవల అతి చిన్న వయస్సులో గుండె పోటుతో ఆకస్మికంగా మరణించాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం టేక్మాల్ మండలం కాదులూరు గ్రామనికి చెందిన వెంకటేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేష్ గౌడ్ చిత్ర పటానికి పూలు జల్లి శ్రద్ధాంజలి గటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తను ఎల్లప్పుడూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడద్దని భరోసానిచ్చారు. వెంకట్ గౌడ్ కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇద్దరు చిన్నారులకు దగ్గరకు తీసుకొని చిన్నారులను చూసి బావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,మాజీ అధ్యక్షులు మాన్ కిషన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మజర్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకులపల్లి పాపయ్య, భక్తుల కిషోర్, మోహన్ రెడ్డి, సుబ్బారావు, చల్లా అనిల్, కిష్టయ్య, నర్సింలు యాదయ్య,తార సింగ్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హరిప్రసాద్, శ్రీనివాస్,చందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

## మంత్రి వాకాటి శ్రీహరికి వినతి

**ఆమనగల్లు,నవంబర్ 16,మన సాక్షి:**



రాష్ట్ర పశు సంవర్ధక శాఖ యువజన క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరిని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఆదివారము ఉదయం సచివాలయంలోని ఆయన చాంబర్ లో కలిశారు.నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతిని పత్రాన్ని అందించి నట్లు తెలిపారు.స్థానిక కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ద్వారా అన్ని కార్యాలయాలు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపినట్లు దృష్టికి ఈ సందర్భంగా కేశవులు తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో మక్తల్ ఇన్చార్జి గవినోళ్ల బాలకృష్ణా రెడ్డి,లు ఉన్నారు.

# నేడు మిర్యాలగూడలో మంత్రుల పర్యటన

**అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**





**మిర్యాలగూడ, నవంబర్ 16, మన సాక్షి :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఈనెల 17న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మిర్యాలగూడ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రుల పర్యటన వివరాలను వెల్లడించారు.

సోమవారం ఉదయం మంత్రులు ఉదయం 9:50 నుండి మధ్యాహ్నం 12:15 వరకు ఈ కింది కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు.

74 కోట్ల రూపాయల ఎం డి ఆర్ నిధులతో శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు చేపట్టిన రోడ్డును మంత్రులు ప్రారంభించనున్నారు . 15 కోట్ల రూపాయల టి ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన రోడ్డును ప్రారంభించనున్నారు. 16 కోట్ల రూపాయల టి ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు , మురికి కాలువలను ప్రారంభించనున్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో41 కోట్ల రూపాయల బీటీ, సీసీ రోడ్డు పనులు,15 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు ఉన్న డబుల్ రోడ్డు ను 6 లైన్లుగా మార్చే పనులలో, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, మున్సిపాలిటీ ఆఫీసు ఏరియా సుందరీకరణ పనులలో పాల్గొంటారు. అనంతరం నంది పాడు బైపాస్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులను తనిఖీ చేస్తారు. 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ప్రారంభిస్తారు. అనంతరం అయ్యప్ప దేవాలయంలో స్వాములతో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పై కార్యక్రమాల అనంతరం మంత్రులు మధ్యాహ్నం 12:30 గంటలకు మిర్యాలగూడ పట్టణం నుండి బయలుదేరి హైదరాబాద్ తిరిగి వెళ్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మట్లవారిపల్లెలో ఘనంగా అంబలపూజ మహోత్సవం



**రామసముద్రం,నవంబర్ 16%ఓ%మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ మట్లవారిపల్లె గ్రామంలో గట్టుశివాలయంలో ఆదివారం అంబలపూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి అయ్యప్ప స్వామి ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు, 41రోజు మాలదారణలో అయ్యప్ప స్వాములకు మొదటి సంవత్సరం మాలవేసిన స్వాములకు కన్యపూజలు, రెండవ సంవత్సరం మాలవేసిన అయ్యప్పలకు కత్తిపూజ మూడవ సారి వేసిన స్వాములకు గంటపూజ,గద పూజ వేదమంత్రాలతో గురుస్వాములు అయ్యప్ప, శివ రెడ్డెప్ప,ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి పన్నీరు, గంధం,పచ్చకర్పూరం వీభూదిలతో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని శుభ్రం చేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రం నిర్వహించారు. ఈ పూజలో అయ్యప్ప భజనలు భక్తులను అకట్టుకొన్నాయి. ఈ అంబళం పూజ కార్యక్రమంలో గట్టు అయ్యప్ప స్వామి బృందం స్వాములు, భక్తులు తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రామసముద్రం,నవంబర్ 16,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు రచ్చబండ కార్యక్రమం, గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం నందు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కన్వీనర్ కేశవరెడ్డి విన్నవించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన ద్వారా రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రామసముద్రం మండలం నడింపల్లె, చెంబకూరు, గజ్జలవారిపల్లె, నారిగానిపల్లె, కమ్మవారి పల్లె ఎలకపల్లె పంచాయతీ నందు కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మదనపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ వైయస్సార్సీపి పరిశీలకురాలు నూతనకాలువ అనూష రెడ్డి, హాజరవుతారని చెప్పారు.కావున రామసముద్రం మండలం వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాలని విజయవంతం చేయాలని కేశవరెడ్డి కోరారు.

## అర్ధరాత్రి కుక్కల దాడిలో గొర్రె మృతి

**అనంతగిరి,నవంబర్ 16,మన సాక్షి:**



అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కుక్కల సైర్య విహారం చేస్తున్నాయి దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు వీధులలో నడవాలంటే ముసలి వాళ్లు చిన్నపిల్లలు భయపడుతున్న పరిస్థితి మండలములోని వసంతాపురం అవాస గ్రామమైన తెల్లబండ తండాలో కుక్కల దాడిలో వాంకుడోత్ మల్సూరు గొర్రె మృతి చెందింది అర్ధరాత్రి సమయములో కుక్కలు దాడి చేశాయని రైతు ఆవేదన చెందారు దీనితో పదివేల రూపాయల వరకు నష్టపోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గొర్రెల సాగుతో జీవనం కొనసాగిస్తున్నానని ఇలా కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందడం పట్ల ప్రభుత్వము స్పందించి ఆర్థిక సహాయం అందించాలని అదేవిధంగా గ్రామంలో కుక్కలను నిర్మూలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పొత్తిళ్ల పాపను పొదివి పట్టుకునేలా..

**సకల సదుపాయాలతో సిద్ధమైన ఎన్ 108**

**శిశువుల కోసం నియోనాటల్ అంబులెన్స్**

శిశు మరణాలను తగ్గించేందుకు ఆధునిక అంబులెన్సులు అందుబాటులోకి వచ్చాయి. నేషనల్ హెల్త్ పాలసీలో ఆధునిక వసతులు సమకూరాయి. ఆస్పత్రులు, అనుభవజ్ఞులైన వైద్యులు సమీపంలో లేకపోవడంతో సరైన వైద్యం దొరక్క బస్తీ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల నవజాత శిశువులను ఆస్పత్రికి తరలించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు నియోనాటల్ అంబులెన్సులు అందుబాటులోకి వచ్చాయి. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108లోనే శిశు వైద్యసేవలను అనుసంధానించారు.

ఎలాగంటే..

జిల్లాకు ఒకటి చొప్పున ఈ అంబులెన్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. నగర పరిధిలో మూడు నియోనాటల్ అంబులెన్సులున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు ఆరోగ్య సమస్యలు వస్తే నిలోఫర్ ఆస్పత్రికి తరలించడానికి వీలవుతుంది. సాధారణ 108 వాహనంలో ఉండే వసతులన్నీ ఇందులోనూ ఉన్నా... అప్పుడే పుట్టిన నవజాతశిశువు నుంచి ఏడాది వయసుండే చిన్నారికి చికిత్స అందించేలా వీటిలో మార్పు చేశారు. నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, ఖరీదైన వెంటిలేటర్, ఇంక్యుబేటర్, రక్తంలోని ఆక్సిజన్‌శాతం(స్యాచురేషన్), హార్ట్‌రేట్ (పల్స్), శ్వాస తీరు, బీపీ పరిశీలించే మానిటర్‌తో అన్ని రకాల వసతులున్నాయి.
ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు 108కు ఫోనుచేసి నియోనాటల్ సర్వీసును కోరిన 30 సెకన్లలోనే బయలు దేరుతుంది. వెంటనే ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్‌లోని వైద్యనిపుణులు ఆన్‌లైన్‌లో సంప్రదించి వివరిస్తారు.

## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం



**మిర్యాలగూడ,నవంబర్ 16,మన సాక్షి:**

సమాజంలో ఉన్న అనేక సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసేది ఒక పత్రిక రంగమేనని..ఎంతో కష్టపడి రాత్రి అనకా పగలనకా వార్తలను సేకరించి అనేక సమస్యలను వెలికితీస్తూ అహర్నిశలు కష్టించి సమాజాభివృద్ధి కోసం విలేకరులు పాటుపడతారని, విలేకరులను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించినట్లుగా భావించాలని ప్రముఖ సామాజి వేత్త, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని విలేకరులను ఘనంగా సన్మానించారు. భారతదేశంలో 1956 లో ప్రెస్ కమిషన్ సూచన మేరకు భారత ప్రభుత్వం 1966 నవంబర్ 16న పత్రికా దినోత్సవం గా ప్రకటించిందని పత్రికా రంగంలో పనిచేస్తున్న విలేకరులను ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల ప్రతినిధులు, పాత్రికేయులు, జనయేత్రీ ఫౌండేషన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు

# మారకపోతే రంగు పడుద్ది

**ఆటోలకు చెత్త ఇవ్వనివారి నివాసాలకు గుర్తులు**

**స్వచ్ఛత కోసం జీహెచ్ఎంసీ వినూత్న ఆలోచన**

స్వచ్ఛ హైదరాబాద్' లక్ష్యంగా జీహెచ్ఎంసీ అనేక చర్యలు తీసుకుంటోంది. ప్రజలు చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో పడేయకుండా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించేలా స్వచ్ఛ ఆటోలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. అయినా చాలా మంది స్వచ్ఛ ఆటోలకు చెత్త ఇవ్వకుండా రోడ్లు, ఇళ్ల పక్కన ఖాళీ స్థలాలు, మురుగు కాల్వల్లో పడేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ వినూత్న ఆలోచన చేసింది. చెత్త ఇవ్వనివారి నివాసాలకు గుర్తు పెట్టాలని నిర్ణయించింది.

పరివర్తనే లక్ష్యంగా..

అంబర్‌పేట్ సర్కిల్–16 పరిధి హిమాయత్‌నగర్, కాచిగూడ, బర్కత్‌పుర, నల్లకుంట ప్రాంతాల్లో ఇటీవల అధికారులు స్వచ్ఛ ఆటోల డ్రైవర్లతో కాలనీలు, బస్తీల్లో పర్యటించారు. ఎవరు చెత్త ఇస్తున్నారో, ఎవరు ఇవ్వటం లేదో గుర్తించారు. ఆటోలకు చెత్తను ఇచ్చేవారి ఇళ్లకు 'ఆకుపచ్చ రంగు', ఇవ్వనివారి ఇళ్లకు 'ఎరుపు రంగు' ముద్ర వేశారు. దీనివల్ల రోడ్లపై పారబోసేవారి వివరాలు తెలుస్తాయని జీహెచ్ఎంసీ ఏఎంఅండ్‌హెచ్‌వో డా.హేమలత చెబుతున్నారు. వారు ఆటోలకు చెత్త ఇవ్వకపోవటానికి గల కారణాలను తెలుసుకుంటున్నారు.ఈ విధానాన్ని నగరవ్యాప్తంగా అమలు చేయాలని యోచిస్తున్నారు.

స్పందించకపోతే జరిమానా

చాలా మంది వారి ఇళ్లకు 'ఎరుపు రంగు' ముద్ర వేస్తుంటే అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. స్వచ్ఛ ఆటోలకు చెత్త ఇస్తే 'ఎరుపు రంగు' ఉన్న చోట తామే 'ఆకుపచ్చ' రంగు వేస్తామని అధికారులు స్పష్టంచేస్తున్నారు. అయినా చెత్తను రోడ్లపై పారబోస్తే ఎరుపు రంగు ఉన్న ప్రతి ఇంటికి రూ.వెయ్యి చొప్పన జరిమానా విధిస్తామంటున్నారు. మార్పు రాకపోతే జరిమానా రెండింతలు అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఒక వేళ ఆటోలు క్రమం తప్పకుండా రాకపోతే వారికీ జరిమానా విధిస్తామని ఏఎంఅండ్‌హెచ్‌వో చెబుతున్నారు. ఏదైనా స్వచ్ఛ ఆటోపై ఎక్కువ ఫిర్యాదులు వస్తే ఆ ప్రాంతానికి మరో ఆటోను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# లేనిది ఉన్నట్టు.. అంతస్తుకో రేటు

**ఇంటి నంబర్ల జారీలో సర్కిల్ అధికారుల వసూళ్లు**

**ఖానామెట్‌లో ఖాళీ స్థలాలు, నోటరీ స్థలాలే లక్ష్యం**



అడిగినంత ఇస్తే.. ఎలాంటి భవనానికైనా ఇంటి నంబర్లు ఇస్తామంటూ పలువురు జీహెచ్ఎంసీ అధికారులు వసూళ్లకు తెగబడుతున్నారు. బహుళ అంతస్తులకైతే.. అంతస్తుకింత చొప్పున వసూళ్లు చేస్తున్నారు. లేని ఇళ్లకు ఇంటి నంబర్లు జారీ చేసిన అల్వాల్ సర్కిల్ అవినీతి బాగోతాన్ని మరవక ముందే.. చందానగర్ సర్కిల్ అధికారుల లీలలు వెలుగులోకి వచ్చాయి. ఖానామెట్, ఇజ్జత్‌నగర్, అయ్యప్పసొసైటీ భూముల్లో కట్టే వివాదాస్పద, అనుమతిలేని భవనాలకు ఇంటి నంబర్లు జారీ చేస్తున్నారు.

ఇళ్లు లేకున్నా నంబర్లు ఇస్తారు..

చందానగర్ సర్కిల్ పరిధిలో వివాదాస్పద భూములు వెయ్యి ఎకరాలకుపైగా ఉన్నాయి. వాటిలో ఇళ్ల స్థలాలు కొని, ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న వారిని పలువురు బిల్డర్లు, నేతలు,అధికారులు లక్ష్యంగా చేసుకుంటున్నారు. తక్కువ ధరకు భూములు కొనేసి.. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. వాటికి ఇంటి నంబర్లు తీసుకోవడం, మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడం ఆనవాయితీగా మారింది. ఈ దందాకు జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ విభాగం అండగా నిలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు కొమ్ముకాస్తుంటే.. రెవెన్యూ విభాగంలోని ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, డీసీలు ఇంటి నంబర్లు ఇస్తున్నారు.

పార్కు స్థలాలు, లేఅవుట్ ఖాళీ స్థలాలను ఆక్రమించే వారితోనూ అవినీతి అధికారులు చేతులు కలుపుతున్నారు. గతేడాది చందానగర్ సర్కిల్‌లోని మదీనాగూడ శాంతినగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలోని రెండు ఖాళీ స్థలాలకు అప్పటి ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి ఇంటి నంబర్లు జారీ చేయడమే అందుకు నిదర్శనం.

అక్రమ సంపాదన ఈ స్థాయిలో ఉన్నందునే.. శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్ల రెవెన్యూ విభాగంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లుగా పనిచేసేందుకు పోటీపడుతుంటారు. ప్రభుత్వ వివాదాస్పద భూముల సమస్యను పరిష్కరిస్తే.. ప్రజలకు ఈ సమస్యలుండవని స్థానికులు సర్కారును కోరుతున్నారు.

రూ.60 లక్షలకు..

ఖానామెట్ లోని 11బై27 సర్వే నంబరులోని వెయ్యి గజాల్లో ఐదంతస్తుల భవనం కట్టారు. సదరు సర్వే నంబరుపై న్యాయస్థానంలో వాజ్యం నడుస్తోంది. అయినా సరే ఆ భవనానికి ఏప్రిల్ 1, 2024న 1219997816, 1219997817, 1219997818, 1219997819, 1219997820 పీటీఐఎన్ నంబర్లతో పది ఇంటి నంబర్లు ఇచ్చారు. అందుకు రూ.60లక్షలు ముట్టినట్లు చెబుతున్నారు. పై స్థాయిలో ఒత్తిడి వల్లే ఇచ్చామని ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ తెలిపారు.




# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

**అనుకోకుండా జరిగిన ప్రమాదమే**

**జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి**

**ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ**

శ్రీనగర్: శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్-ఎ-మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్? మాడ్యూల్?పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్? శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్? స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్? 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్? పోలీస్ చీఫ్? నళిన్ ప్రభాత్? మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్?లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే ఢిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది

మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్మూకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్? నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్?తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్?లో డా.ముజమ్మిల్, డా.అదీల్?ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్?ఏ టెస్ట్?లో ఉమర్? ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్?లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

# 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

**ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు**

**ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది**

**సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది**

**సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్**

**ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు**




**పాట్నా:** బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఏ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్?లో వాళ్లు వాడిన ట్రిక్? బంగాల్?, తమిళనాడు, ఉత్తర్?ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.ఇదిలా ఉండగా, బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 243 స్థానాల్లో 202 సీట్లు గెలుచుకుని అధికారం దక్కించుకుంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలవగా, జేడీయూ 85, ఎల్జేపీ (రామ్ విలాస్?) 19, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు దక్కించుకున్నాయి. మహాగఠ్?బంధన్? దారుణంగా నిరాశపరిచింది. ఆర్జేడీ 25, కాంగ్రెస్ 6, సీపీఐ(ఎంఎల్)2, సీపీఐ(ఎం) 1 స్థానాలను గెలుపొందాయి.

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగఠ్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి.

ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏపీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు-ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం.

తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు

ఆర్జేడీ-కాంగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువత కు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది.

# 141 స్థానాల్లో పోటీచేసి 25 సీట్లే గెలిచిన లాలూ పార్టీ

సీమాంచల్:బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ-తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ-తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతకంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి.ఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధికంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీచేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42 ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడంతో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది. బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు సాధించింది. ఇది నాలుగింట మూడు వంతుల మెజారిటీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 200 మార్కును దాటడం ఇది రెండోసారి. 2010 ఎన్నికల్లో ఏకంగా 206 సీట్లను సాధించిన రికార్డు దానికి ఉంది. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాలను, బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానాన్ని గెల్చుకున్నాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించారు. ఎన్నికల్లో ప్రారంభం నుంచి తమకు అన్యాయమే జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వెల్లడించారు.బిహార్ ఎన్నికల ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో తెలుసుకునేందుకు లోతుగా అధ్యయనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.